


ఆదివారం 19 ఏప్రిల్ 2026 పేజీలు : 8

## సీఎం సహాయనిధి చెక్కులు లబ్ధిదారులకు 49 చెక్కులు అందించిన వెడ్మ బొజ్జు పటేల్



# అభివృద్ధికి పాటుపడుతూ మరిన్ని అవార్డులు అందుకోవాలి



అటవీ ఉత్పత్తులపై ఆధారప డి, పోడు వ్యవసాయం చేసు కుంటూ జీవనం కొనసాగిస్తు న్న కొలాం కులస్తుల అభివృద్ధి కి, వారిని చైతన్యవంతులుగా తీర్చి దిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న ఆదిమ గిరిజన కొలాం సేవా సంఘం రాష్ట్ర అ ధ్యక్షుడు కొడప సొనేరావ్ భవి ష్యత్తులో రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో మరిన్ని ఉన్నతమైన అవార్డు లను అందుకోవాలని ఎస్సీ, ఎస్టీ శాఖల రాష్ట్ర మంత్రి అ డ్లూరి లక్ష్మణ్ అభిప్రాయ ప డ్డారు.



# 20 నుంచి సంక్షేమ వారోత్సవాలు




**విజయ వంతం చేయండి**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి రామకృష్ణారావు**

## 38 ద్విచక్ర వాహనాల తనిఖీ, 10 ద్విచక్ర వాహనాల స్వాధీనం

ప్రజల రక్షణ, సంరక్షణ సక్ర మంగా నిర్వహించడానికి క మ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సెర్చ్) లను నిర్వహించడం జరుగుతుందని స్పెషల్ బ్రాంచ్ డి ఎస్పి పోతారం శ్రీని వాస్ తెలిపారు. ఇచ్చోడ మం డలంలోని జోగిపేట గ్రామంలో ఉదయం ఐదు గంటల నుండి 70 మంది సిబ్బందితో కమ్యూ నిటీ కాంటాక్ట్ ను నిర్వహించా రు.



# ఉట్నూర్ లో బిజెపి నాయకుల నిరసన కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం

**ఉట్నూర్, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి )**భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రినరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళ బిల్లు నియోజకవర్గాల పునరవిభజన బిల్లు ప్రవేశపెట్టగా కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమి వ్యతిరేకంగా ఓటు వేయడం వల్ల బిల్లు పాస్ కాలేదని కాంగ్రెస్ పార్టీ వైఎస్ఆర్ కి నిరసంగా ఎన్డీఏ దేశవ్యాప్త నిరసనలు చేయాలని పిలుపుమేరకు శనివారం ఉట్నూర్ లోని ఎన్టీఆర్ చౌరస్తాలో బిజెపి పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ పార్టీ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో నాయకులు కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ భారతదేశంలో ఉన్నటువంటి 72 కోట్ల మహిళల పట్ల ఉన్న ప్రేమ ఏంటో వివక్ష ఏంటో కండ్లకు కట్టినట్టుగా పార్లమెంటు సాక్షిగా కనబడ్డదని ఆయన విమర్శించారు. మహిళలందరూ కూడ భారతీయ జనతా పార్టీని ఆదరించి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని ఆశీర్వదించాలని ఆయన కోరారు . మహిళా బిల్లు, పునరవిభజన బిల్లు ముందుకు వెళతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ



నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, ఉట్నూర్ మండల అధ్యక్షుడు బింగి వెంకటేష్, జిల్లా కార్యదర్శి కొండేరి రమేష్, బిజెపి మాజీ ఎంపిటీసీలు సీపతి లింగ గౌడ్, కందుకూరి రమేష్, సాల్గరే రవీందర్, మాజీ ఎంపీపీ ఆడే ధన్లాల్, బిజెపి లీగల్ సెల్ నాయకులు న్యాయవాది భానోత్ జగన్ నాయక్, బిజెపి నాయకులు సాదిగే రాజేశ్వర్, బొద్దు కిరణ్, కాల్వ రవి, గొల్లె భకీర్త, మరికంటి నారాయణ, గంటా విజయ్, కాల్వ సతీష్, సంపంగి గంగాధర్, కుటికెల రమేశ్, పులి శ్రీకాంత్, కనక విజయ్, శ్రీనివాస్, బాణావత్ జితేందర్, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**నేరడిగొండ, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని లఖంపూర్ (బి) గ్రామంలో శనివారం అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం మరియు కోడిగుడ్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం అంబికా మరియు ఆరోగ్య సిబ్బంది గర్భిణీలకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. రక్తహీనతపై అప్రమత్తత అవసరం ఈ సందర్భంగా ఏఎన్ఎం మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలు రక్తహీనత బారిన పడకుండా ఉండాలంటే ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రక్తహీనత సమస్యతో బాధపడుతున్న వారు వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ( పి హెచ్ సి ) వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని, వైద్యుల సూచనల మేరకు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు అనంతరం గ్రామ సర్పంచ్ సెడమకి సుజాత గంగాధర్ మాట్లాడుతూ.. గ్రామంలోని యువత చదువుపై దృష్టి సారించాలని



పిలుపునిచ్చారు. 18 ఏళ్ల వయసు నిండని అమ్మాయిలకు వివాహాలు చేయడం సామాజిక నేరమని, చట్టరీత్యా అది శిక్షార్హమని స్పష్టం చేశారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి బాల్య వివాహాలు ప్రోత్సహిస్తే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, ఆశ రజిని,గర్భిణీ స్త్రీలు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వడ్రంగిల వర్క్ షాపులకు అనుమతించండి

**బోథ్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)** వడ్రంగిల వర్క్ షాప్ లకు అనుమతి ఇవ్వాలని బోథ్ విశ్వకర్మలు అదిలాబాద్ డి ఎఫ్ ఓ ని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓకు పలు సమస్యలను విన్నవించినట్లుగా పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కర్రపని నమ్ముకుని జీవనం సాగిస్తున్నామని, కొందరు అధికారులు మీ షాప్ లు అనుమతి లేకుండా పని చేయవద్దని వేధిస్తున్నారని మొర పెట్టుకున్నట్లుగా తెలిపారు. టింబర్ డిపో నుంచి కొనుగోలు చేసిన కర్రతో పనిచేస్తున్నప్పటికీ అనుమతుల పేరిట తమను వేధిస్తున్నట్లుగా పేర్కొన్నారు. ముఖ్యంగా తమ ఇళ్ల వద్ద పనిచేయకుండా పని కల్పించిన వారి ఇండ్ల వద్దనే చేయాలని పదేపదే చెబుతున్నట్లుగా తమ గోదును వెల్లబోసుకున్నట్లు తెలిపారు. సమస్యలను సానుకూలంగా విన్న అధికారి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తన వంతుగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలిక్ రమేష్, అల్లి



శంకర్, ఉప్పుల దాసు,సొరాల రూపేష్, గట్టు వేణు,కొండనాగుల ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు లబ్ధిదారులకు 49 చెక్కులు అందించిన వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి )**ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం49 సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేసిన నిర్మల్ డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుంది అని అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన కుటుంబాలకు పెద్దన్నగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 20,000 నుండి 60,000 రూపాయల చెక్కులు అందిస్తూ అండగా నిలుస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ భూషణ్ మాజీద్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం రమేష్ జమాల్ మండల పార్టీ అధ్యక్షుడు దొనికేని దయానంద్ లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20 నుండి సార్వత్రిక పదవ, ఇంటర్ పరీక్షలు

**నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 18 ,( ప్రజాజ్యోతి ).**తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 20 నుండి 27 వరకు పదవ మరియు ఇంటర్ పరీక్షలు నిర్మల్ జిల్లా లో 9 పరీక్ష కేంద్రాలలో నిర్వహిస్తున్న ట్లు నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న తెలిపారు .పదో తరగతి పరీక్షకు జిల్లాలో 4953 విద్యార్థులు ,ఇంటర్మీడియట్ పరీక్షకు 3738 విద్యార్థులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో పదవ తరగతి కొరకు నిర్మల్ లో సోమవారపేట హై స్కూల్ ,ఖస్బ హై స్కూల్, ఆశ్రమ బాలికల పాఠశాల, భైంసాలో కిసాన్ గల్లి బాలికల పాఠశాల, ఆశ్రమ బాలికల పాఠశాలలో కేంద్రాలుగా కలవని చెప్పారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యార్థుల కొరకు నిర్మల్ లో జుమ్మెరత్ పెట్ పాఠశాల ,ఈదుగాం పాఠశాల, మంజులాపూర్ పాఠశాలలు, భైంసాలో ప్రభుత్వ పాఠశాల మదీనా కాలనీలో పరీక్ష కేంద్రాలు కలవని వెల్లడించారు. ఈ పరీక్షల నిర్వహణ కోసం 20 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్ చొప్పున నియమించినట్లు తెలియజేశారు .అదేవిధంగా ప్రతి కేంద్రానికి చీఫ్ సూపరిడెంట్, డిపార్టెంటల్ అధికారులను నియమించినట్లు చెప్పారు.ప్రతి పరీక్ష కేంద్రంలో సెట్టింగ్ స్క్వాడ్ ను ఉంచుతున్నట్లు వెల్లడించారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ సిబ్బంది పోలీస్ సిబ్బంది ఉంటారని వెల్లడించారు. ఈ పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరియు పగలు 2గంటల 30నింషాల నుండి సాయంత్రం 5గంటల 30నింషాల వరకు జరగనున్నట్లు వెల్లడించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు కచ్చితంగా హాల్ టికెట్ తో పాటు ఏదైనా ప్రభుత్వ చే జారీ చేయబడిన ఒరిజినల్ గుర్తింపు కార్డు వెంట తీసుకొని రావాలని ఆయన విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను వెబ్సైట్ నుంచి ఆన్లైన్ డౌన్లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లను పూర్తయినట్లు తెలియజేశారు

# సర్వేలు ముగిసిన దక్కని హక్కులు

**– ఆదివాసీల ఆవేదన**



**నేరడిగొండ ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ముఖ్యంగా గిరిజన, ఆదివాసీలకు సంబంధించిన పి.ఓ.టి (ప్రోహిబిషన్ అఫ్ ట్రాన్స్ఫర్ అఫ్ ల్యాండ్స్ ) మరియు సాదా బైనామా భూములకు పట్టాలు మంజూరు చేయాలని ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి మహేందర్ జాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సర్వేలు పూర్తయినా అందని పట్టాలు ఈ సందర్భంగా మహేందర్ జాదవ్ మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వం సాదా బైనామా క్రమబద్ధీకరణ మరియు పి.ఓ.టి భూములపై క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించిందని గుర్తు చేశారు. అధికారులు అన్ని వివరాలు సేకరించినప్పటికీ, నేటికీ గిరిజనులకు పట్టాలు అందకపోవడం పట్ల ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. "ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులైనా, గిరిజన రైతుల చిరకాల వాంఛ అయిన భూ హక్కుల విషయంలో ఎందుకు జాప్యం చేస్తోంది?" అని ఆయన ప్రశ్నించారు.

**ఉద్యమానికి సిద్ధం – హెచ్చరిక**

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని చెప్పిన ప్రభుత్వం, ఆచరణలో మాత్రం విఫలమవుతోందని ఆయన ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించి, అర్హులైన గిరిజనులందరికీ పట్టా పుస్తకాలు పంపిణీ చేయాలి.ఒకవేళ ప్రభుత్వం పట్టాల పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే, ఆదివాసీ గిరిజనుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని మహేందర్ జాదవ్ హెచ్చరించారు.తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి గిరిజన భూ సమస్యలను పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సిరికొండ జిసిసి డిఆర్ డిపో సేల్స్ మెన్ (బినామీ)భర్త అరెస్ట్ రిమాండ్

**సిరికొండ, ఎప్రిల్ 18, (ప్రజా జ్యోతి)** ఆదివాసి గిరిజన మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం తోపాటు లైంగిక వేధింపులకు గురిచేసిన గిరిజన సహకార సంస్థ (జిసిసి) సిరికొండ డిఆర్ డిపో సేల్స్ మెన్ భర్త, బినామీ సేల్స్ మెన్ ఆనంద్ రావు ను సిరికొండ పోలీసులు అరెస్ట్ చే సి రిమాండ్ కు తరలించారు. స్థానికుల కథనం ప్రకారం శుక్ర వారం రేషన్ బియ్యం కోసం కొండాపూర్ లో ఉన్న డిఆర్ డిపో రేషన్ షాపుకి ఇంద్రవెల్లి మండలం ధనోరా గ్రామానికి చెందిన ఒక ఆదివాసి గిరిజన మహిళ వెళ్లగా అక్కడ సేల్స్ మెన్ విధులు నిర్వహిస్తున్న (బినామీ) సేల్స్ మెన్ భర్త ఆ నందరావు ఆమెపట్ల దురుసు గా ప్రవర్తించడంతో పాటు అసభ్యకరంగా ప్రవర్తిస్తూ లైం గిక వేధింపులకు గురిచేశాడు దీంతో ఆమె స్థానికుల సహ యంతో పోలీసులను ఆశ్ర యించింది. ఆ మహిళ ఇచ్చి న ఫిర్యాదు మేరకు సిరికొండ పోలీసులు ఆ బినామీ సేల్స్ మెన్ ఆనంద్ రావు పై కేసు నమోదు చేసి శనివారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలిం చారు.

**తహసిల్దార్ కు వినతి**

రేషన్ బియ్యం కోసం షాపు కు వెళ్లిన ఒక ఆదివాసి గిరిజన మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఆ బినామీ సేల్స్ మెన్ చౌహాన్ ఆనంద్ రావు ను కఠినంగా శిక్షించాలని ఆది వాసీ గిరిజన సంఘాల నాయ కులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పెద్ద ఎత్తున ఆందోళ నకు దిగారు. శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన బినామీ సేల్స్ మెన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాం డ్ చేశారు. అనంతరం తహ సిల్దార్ తుకారాంకు ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమాయక ఆదివాసి గిరి జన మహిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్య లతో శిక్షించక పోవడం వల్లనే అవి పునరావృత మవుతు న్నాయని పేర్కొన్నారు. రేషన్ షాపుకు బియ్యం కోసం వెళితే ఆ సేల్స్ మెన్ భర్త అక్కడే తిష్ట వేసి ఆ గిరిజన మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో పాటు లైంగిక దాడికి యత్నించినట్లు తెలిపారు. ఆసేల్స్ మెన్ భర్త ఆనందరావు పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. త హసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన వారిలో తుడుందె బ్బ మండల అధ్యక్షుడు యాదవ్



రావు, కొమరం భీమ్ ఆశయ సాధన కమిటీ అధ్య క్షు డు పాండు, విద్యార్థి సంఘం నాయకుడు భగవంత రావు తదితరులు పాల్గొన్నారు.

**సిరికొండ డిఆర్ డిపో సేల్స్ మెన్ విజయ లక్ష్మి తొలగింపు**

గత కొంతకాలంగా సిరికొండ మండల కేంద్రంలో ఉన్న గిరి జన సహకార సంస్థ డిఆర్ డి పో సేల్స్ మెన్ గా విధులు ని ర్వహిస్తున్న చౌహాన్ విజయ లక్ష్మిని విధుల నుంచి తొలగించినట్లు గిరిజన సహకార సం స్థ ఇచ్చోడ బ్రాంచ్ మేనేజర్ జాదవ్ రమేష్ తెలిపారు. సెల్స్ మెన్ భర్త రేషన్ సరుకుల కోసం వచ్చిన ఒక ఆది వాసి గిరిజన మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దుకాణంకు వచ్చే మహిళ పట్ల దురుసుగా ప్రవర్తించడం హేయ్యమైనా చర్యగా ఆయన అభివర్ణించారు. సేల్స్ మెన్ గా నియమితులైన విజయలక్ష్మి విధులు నిర్వహించాల్సి ఉండగా ఆమె భర్త ఆనంద్ రావు అధికారుల కళ్లు గప్పి విధులు నిర్వహించే వారని, ఫిర్యాదులు వచ్చిన పలు మార్లు హెచ్చరించి నప్పటికీ ఆమెలో ఎలాంటి మార్పు రాలేదని, అధికారుల ఆదేశాలు భేఖాతరు చేస్తూ భర్తకు విధులు అప్పగించేదని ఆయన పేర్కొన్నారు. అందుకని హెడ్ ఆఫీస్ కు ఆమెను సరెండర్ చే యనున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం పక్కనే ఉన్న సుంకిడి డిఆర్ డిపో సెల్స్ మెన్ గా పని చేస్తున్న జైపాల్‌ను సిరికొండ ఇన్చార్జి సెల్స్ మెన్‌గా నియమించినట్లు తెలిపారు.

## బాధిత కుటుంబానికి పి.ఆర్.టి.యు. టి.ఎస్ చేయూత



**అదిలాబాద్ టౌన్,ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)**సహచర ఉపాధ్యాయు రాలు , పి.ఆర్.టి.యు టి. ఎస్ క్రియాశీల సభ్యురాలు గీత. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెప్రాల గ్రామం బేల మండలం లో స్కూల్ అసిస్టెంట్ గా హిందీ బోధిస్తూ విధులు నిర్వహిస్తుంది. ఈమె ఆకస్మిక మరణం చెందడం పట్ల పి ఆర్ టి యు జిల్లా శాఖ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతిని తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు పి.ఆర్. టి.యు టి.ఎస్ వారి సంక్షేమ నిధి నుండి లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొమ్ము కృష్ణ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహస్వామి,జిల్లా గౌరవ అధ్యక్షులు డి.గోవర్ధన్, బేల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దేవ్ రావు, నితిన్ కుమార్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజు చౌహ్వే, ఆరె భాస్కర్, ఎస్. వినోద్ రెడ్డి, వై వినోద్ రెడ్డి, గాజుల రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వర్, రవీందర్ రెడ్డి, సాగర్ రెడ్డి, చిలుక పోచ్చన్న ఇస్తారి, మదన్ లాల్, రమేష్ వివిధ మండలాల సభ్యులు జింక నరహరి, సీమర్ల నర్సయ్య జక్కుల రవి పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 18 ,( ప్రజాజ్యోతి ).**జిల్లాలో నిబద్ధతతో పనిచేస్తున్న నిజమైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. నూతనంగా ఏర్పాటైన జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు శనివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని, అర్హత గల ప్రతి విలేకరికి కార్డు అందేలా చూడాల్సిన బాధ్యత జిల్లా పౌర సంబంధాల అధికారి (డిపిఆర్ఓ), కమిటీ సభ్యులపై ఉందన్నారు.అక్రిడిటేషన్ కార్డుల మంజూరుకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జీవోలోని మార్గదర్శకాల ను కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. ముఖ్యంగా క్రిమినల్ నేపథ్యం ఉన్న వ్యక్తులు, ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బందికి కార్డులు జారీ చేయకూడదని ఆమె ఆదేశించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని, త్వరలోనే జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ పూర్తిస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఇ. విష్ణువర్ధన్, కమిటీ సభ్యులు అల్వాల హనుమంతు, కొండూరి రవీందర్, అల్లం అశోక్, ఆర్. మహేందర్, ఎం.ఎ. వసీం, రామెళ్ళ రాజేశ్వర్, సిరిపురం నాగరాజు, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వారోత్సవాలు సమర్థవంతంగా నిర్వహించాలి

**"ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా సంక్షేమ వారోత్సవాలు సమర్థవంతంగా నిర్వహించాలి**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 18 ,( ప్రజాజ్యోతి ).రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా, ఈ నెల 20 వ తేదీ నుండి, 26 వ తేదీ వరకు 7 రోజుల పాటు సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పలు శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు క్విజ్, పెయింటింగ్ లాంటి పోటీలు నిర్వహించాలని పేర్కొన్నారు. వసతి గృహాలలో మరమ్మత్తు పనులను చేపట్టాలని తెలిపారు. ప్రత్యేక నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. రైతు రిజిస్ట్రేషన్ వంద శాతం పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, కలెక్టరేట్లోని సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన - ప్రగతి -ప్రణాళిక కార్యాచరణలో ఈనెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు ప్రజా భాగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ గురుకులాలలో, వసతి గృహాలలో పారిశుధ్యం, మరమ్మత్తు పనులు చేపడుతామని తెలిపారు. విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రత్యేక నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని, రైతుల రిజిస్ట్రేషన్ వంద శాతం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిపిఓ జీవరత్నం, జిల్లా సంక్షేమ అధికారి వినూత్న, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు దయానంద్, అంబాజీ, శ్రీనివాస్, మోహన్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, డీఈవో భోజన్న, జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి, డిఎంహెచ్వో రాజేందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన జనగణన శిక్షణ



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 18 ,( ప్రజాజ్యోతి )నిర్మల్ మున్సిపాలిటీ కార్యాలయ సముదాయంలో ఈ రోజు నుండి మూడు రోజులపాటు జనగణన శిక్షణ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ శిక్షణలో ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ జీవా రత్నం రాష్ట్ర మాస్టర్ ట్రైనర్ పి.జి.రెడ్డి జిల్లా పరిశీలకుడు సౌరభ్ జిల్లా మాస్టర్ ట్రైనర్ నీలా రమేష్ గారు హాజరయ్యారు. అదేవిధంగా డీఈఓ కార్యాలయ సిబ్బంది లింబాద్రి మరియు ప్రవీణ్ కుమార్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ జీవరత్నం మాట్లాడుతూ, పాల్గొనే ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లు అన్ని శిక్షణా సెషన్లకు తప్పనిసరిగా హాజరై డిజిటల్ ఎన్యూమరేషన్ విధానాన్ని పూర్తిగా అవగాహన చేసుకోవాలని సూచించారు. హౌస్ లిస్టింగ్ జనగణనలో సరైన, ఖచ్చితమైన సమాచారం సేకరణ అత్యంత కీలకమని ఆయన తెలిపారు. ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ద్వారా సిబ్బంది ఆధునిక డిజిటల్ పద్ధతులపై అవగాహన పెంపొందించుకొని జనగణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించగలరని అధికారులు తెలిపారు.

## బౌద్ధ జయంతిని రాష్ట్ర పండుగగా, ప్రభుత్వ సెలవుగా ప్రకటించాలి

**బౌద్ధ సంఘాల డిమాండ్**



సోనాల మండలం ఏప్రిల్ 18,(ప్రజాజ్యోతి) ప్రపంచవ్యాప్తంగా శాంతిని, అహింసను ప్రబోధించిన గౌతమ బుద్ధుని జన్మదినమైన 'బౌద్ధ జయంతి'ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మరియు ఆరోజును ప్రభుత్వ సాధారణ సెలవుగా ప్రకటించాలని బౌద్ధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయం పైన శనివారం సోనాల తాసిల్దార్ మల్లేష్ గారికి మెమోరాండం సమర్పించారు. బౌద్ధ మహా సభ మండల అధ్యక్షులు, అమృత రావు పాటిల్మా ట్లాడుతూ, తెలుగు రాష్ట్రాల్లో బౌద్ధానికి ఘనమైన చరిత్ర ఉందని గుర్తు చేశారు. అమరావతి, నాగార్జునకొండ వంటి అనేక ప్రాంతాలు బౌద్ధ సంస్కృతికి నిలయాలని, అటువంటి గడ్డపై బుద్ధుని పుట్టినరోజును అధికారికంగా జరపకపోవడం విచారకరమని వారు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో బౌద్ధ సంఘాల నాయకులు పాముల సంతోష్, భగత్ శంకర్, సంఘపాల్ పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్‌లో చల్లని అంబలి.. చల్లని మనసు

**మానవతా విలువలు పెంపొందించే సేవలు చేయాలి: సుగుణక్క**

**వేసవిలో ప్రజలకు అండగా అంబలి పంపిణీ**



ఆసిఫాబాద్ ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి యూబీవై ఫౌండేషన్ చైర్మన్, డీసీసీ ఉపాధ్యక్షుడు తారిక్ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ పట్టణంలో శనివారం అంబలి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ముఖ్య అతిథిగా హాజరై, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ.. జిల్లా కేంద్రం కావడంతో వివిధ మండలాల నుంచి పనుల నిమిత్తం వచ్చే గ్రామీణ ప్రజలకు అంబలి పంపిణీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఎండాకాలంలో అధిక ఉష్ణోగ్రతలతో ప్రజలు ఇబ్బంది పడుతున్న తరుణంలో అంబలిశరీరానికి చల్లదనాన్నిచ్చి ఆరోగ్యాన్ని కాపాడుతుందని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మానవతా విలువలను పెంపొందిస్తాయని, అవస రమైన చోట ప్రజలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యతఅని పేర్కొన్నారు. యూబీవై ఫౌండేషన్ సేవలను ఆమె అభినందించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు యూబీవై ఫౌండేషన్ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ ఎంపీ తేజస్వి వ్యాఖ్యలపై గుడాల అనీష్ కుమార్ ఫైర్.....



సోనాల మండలం. ఏప్రిల్, 18: (ప్రజా జ్యోతి) పార్లమెంట్ లో బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య ఆంధ్రప్రదేశ్-తెలంగాణ విభజనపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై సోనాల మండల కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గయువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటును భారత్ పాకిస్తాన్ విభజనతో పోల్చుతూ ఎంపీ తేజస్వి సూర్య లోక్ సభలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ఖండిస్తున్నాం అన్నారు. ఈ వ్యాఖ్యలు నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవవన్ని దెబ్బతీసేలా ఉన్నాయని వందలాదిమంది విద్యార్థుల ఆత్మబలి దానాలకు చలించి నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల అభిష్టం మేరకు తల్లి సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని ఒక రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్ట కరమని మండిపడ్డారు. విద్యార్థుల ఆత్మ బలిదానాల తో త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణను ఇండియా పాకిస్తాన్ విభజన తో పోల్చిన ఎంపీ ని వెంటనే సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేశారు. తేజస్వి సూర్య బేషరతు గా నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాజుల పోతన్న,కసిరే పోతన్న,అమృతరావు పాటిల్,శంకర్, శ్రీనివాస్,బాలాజీ,మద్దెల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట

అబ్దుల్లాపూర్ సర్పంచ్ దడిగే జయలలిత భోజన్న



**లోకేశ్వరం ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి )** రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అన్ని రకాల చర్యలు చేపడుతుందని అబ్దుల్లాపూర్ గ్రామ సర్పంచ్ దడిగ జయలలిత భోజన్న అన్నారు శనివారం రోజున మహిళా శక్తి భవనానికి స్లాబు వేయడానికి ముందు ఆమె భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు మహిళ శక్తి క్యాంటీన్లతో పాటు పెట్రోల్ బంకులు ఇందిరమ్మ ఇండ్లు మహిళా స్వశక్తి రుణాలు అనేక రకాల పథకాలతో మహిళలను ఆర్థికంగా అలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని ఆమె అన్నారు ఎమ్మెల్యే రామారావు పటేల్ గారి సహకారంతో 30 లక్షల సిసి రోడ్డు తో పాటు 40 లక్షల వ్యయంతో మహిళా శక్తి భవనాలు ఇవ్వడం జరిగిందని ఆమె పేర్కొన్నారు ఎమ్మెల్యే, రామారావు పటేల్ అండదండలతో పార్ల మెంట్ సభ్యులు గేడం నగేష్ గారి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం కృషితో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఆమె పేర్కొన్నారు కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు అధ్యక్షులు జ్యోతి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తోట గంగాధర్ అభి వృద్ధి కమిటీ సభ్యులు పుంద్రు రమేష్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి రాజు ఎస్ హెచ్ జి వి ఓ ఏ లు గుంట గారి తిరుమలత దడిగ రాధా తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ పట్ల అవగాహన పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్




**ఖానాపూర్ ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలలో బాగంగా ఖానాపూర్ పోలీసులు నిర్వహించిన రోడ్డు భద్రత ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యేవెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటో ల టాటా మ్యాజిక్ లు నడిపించేటప్పుడు ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే మత్తు పానీయాలు సేవించి డ్రైవింగ్ చేయరాదని తప్పనిసరి ప్రమాదాలు జరిగినట్లయితే నష్టపోకుండా ఆటో డ్రైవర్ల అందరూ ఇన్సూరెన్స్ తో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు ప్రభుత్వపరంగా ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం ఆలోచిస్తుందని సందర్భంగా తెలిపారు ఆటో డ్రైవర్లు ఇతర ప్రైవేటు వాహన చోదకులతోపాటు టూ వీలర్స్ మైనర్ బాల బాలికలకు తల్లి దండ్రులు ఇవ్వరాదని అలా చేసినట్లయితే శిక్ష వారికి పడుతుందన్న సంగతి తెలుసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

## పేదల దహర్థి తీర్చడానికే చలివేంద్రం

కె ఆర్కే కాలనీలో చలివేంద్రం

ప్రారంభించిన బోరంచు శ్రీ కాంత్ రెడ్డి



**ఆదిలాబాద్ టౌన్, ఎప్రిల్ 18, (ప్రజా జ్యోతి)**దవేసవికాలం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు జిల్లా కేంద్రంలోని కె ఆర్ కె కాలనీలో ఏర్పాటుచేసిన జనతా చలివేంద్రాన్ని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చలివేంద్రం నిర్వాహకులు కాలనీ వాసుల తో కలిసి పలువురికి మంచి నీటిని అందజేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం కాలనీలో వైద్య సేవలు అంది స్తున్న ఆదిలాబాద్ రిమ్స్ సి ఎం ఓ అలీషా ఫాతిమా, మా జీ కౌన్సిలర్ డా. లక్ష్మణ్‌లని ప్రత్యేకంగా అభినందించి వారు అందిస్తున్న సేవలను కాలనీ వాసులు సద్వినియోగం చే సుకోవాలని కోరారు. ఈ కా ర్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ముబారక్, మౌలానా, సాదీఖ్ సయాద్ జుబేర్, హఫీజ్, నారాయణ్ అడ్వకేట్, మాజీ కో ఆప్షన్ మెంబర్ అజీజ్, అ ల్మాస్, అజర్, అశోక్ ,అన్వర్ ఖాన్ తదితరులు ఉన్నారు.

## పంట రుణాల పునరుద్ధరణపై రైతులతో అవగాహన సదస్సు



**లక్ష్మణ చాంద,18 (ప్రజా జ్యోతి)** లక్ష్మణచాంద మండల కేంద్రంలో పంట రుణాల కిసాన్ క్రెడిట్ కార్డ్ ఖజజ పునరుద్ధరణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ప్రాంతీయ మేనేజర్ శ్రీ నవీన్ కుమార్ పురం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతు రైతులు తమ పంట రుణాలను గడువులోపు పునరుద్ధరించుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. సమయానికి రుణాన్ని రీన్యువల్ చేసుకుంటే రైతులకు 3 శాతం వడ్డీ రాయితీ లభిస్తుందని, గడువు దాటితే వడ్డీ రేటు పెరిగి రైతుల పై భారం పడు తుంది.ఈ కార్యక్రమంలో నిర్మల్ లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్ మాట్లాడుతూ, పంట రుణాల పునరుద్ధరణ అవసరాన్ని వివరించారు. అలాగే బ్యాంక్‌లో డిపాజిట్ల ప్రాముఖ్యత, వాటి వల్ల ఖాతాదారులకు కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వ బీమా పథకాల గురించి కూడా కస్టమర్లకు వివరించారు. ఈ సమావేశంలో టీజీబీ నిర్మల్ రీజియన్ సీనియర్ మేనేజర్ బిజినెస్ విలాస్, లక్ష్మణచాంద బ్రాంచ్ మేనేజర్ రాజశేఖర్, డీఓ రికవరీ చిన్నా రెడ్డి, సర్పంచ్ ఓస కవిత రాజు, నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సురకంటి ముత్యం రెడ్డి,ఉప సర్పంచ్ లక్కల వర్ష రవి,అట్ల రామ్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్లు ప్రశాంత్, శాంతన్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన



**బోథ్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోనిబాబెర తాండా, బాబేర, చింతగూడ గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో ఎల్ రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పలు విషయాలను కూలీలకు సూచించారు. ముఖ్యంగా ఎన్ ఎం ఎం ఎస్ యాప్ ద్వారా రెండుసార్లు హాజరు తీసుకునే విధానాన్ని వివరిస్తూ రెండు ఫోటోలకు మధ్య కనీసం నాలుగు గంటల వ్యవధి ఉంటుందని పేర్కొన్నారు. కావున కూలీలందరూ ఉదయం 6 గంటలలోపు పనికి హాజరు అయి రెండవసారి హాజరు వేసుకోవాలని సూచించారు.పనులను కొలతల ప్రకారం చేసినట్లయితే పూర్తి స్థాయి వేతనం అందుతుందని తెలిపారు. అలాగే పని ప్రదేశంలో త్రాగునీరు, నీడ కొరకు ఏర్పాట్లు చేయాలని ఆయా గ్రామ సర్పంచ్ లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ పీ ఓ జగ్దేరావు, సర్పంచులు జాధవ్ రూప్ చంద్, రాథోడ్ పద్మ, ఆత్రం సునీత, పంచాయతీ కార్యదర్శి బాపూరావు ఈసీ మధుకర్, టి ఏ నవీన్, ఎఫ్ ఏ దత్తురాం మేట్లు తదితరులు పాల్గొన్నారు.

## శోభాయ మానంగా గోమాతకు హారతి



**బాసర ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా బాసర శ్రీ వేద భారతి పీఠంలో ప్రతి శనివారం నిర్వహించే గోహారతి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా రుద్ర హోమం రుద్రాభిషేకలు నిర్వహించి గోహారతి కార్యక్రమాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. భారతదేశానికి వ్యవసాయం వెన్నుముక ఆ వ్యవసాయానికి గోవులు ఆధారం ఆ గోవులను పూజించుకోవడం ప్రతి ఒక్కరికి కర్తవ్యం అని స్వామీజీ తెలియజేశారు వచ్చిన భక్తులందరికీ అన్నదానం నిర్వహిస్తున్నారు

## ప్రజల దాహార్తిని తీర్చడానికే చలివేంద్రం ఏర్పాటు

-సర్పంచ్ కురుమే అన్నపూర్ణ



**బోథ్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)**బోథ్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రానికి పలు పనుల నిమిత్తం వచ్చే ప్రజల దాహార్తిని తీర్చుడానికి వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లుగా పేర్కొన్నారు. అలాగే ప్రజలు పనుల నిమిత్తం బయటకి వచ్చే ముందు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పనులను త్వరగా ముగించుకొని వడదెబ్బకు గురికాకుండా ఉండాలని కాకుండా నీటిని ఎక్కువగా త్రాగాలని తద్వారా వేసవి ఎండ తీవ్రతనుండి రక్షించుకోవచ్చు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ ఎంపీ ఓ ఈవో ఉప సర్పంచ్ విజయలక్ష్మి మాజీ ఎంపీటీసీ మహేందర్, వార్డ్ మెంబర్ భవాని రమేష్ సన్నీ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# జోగిపేట్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

**38 ద్విచక్ర వాహనాల తనిఖీ, 10 ద్విచక్ర వాహనాల స్వాధీనం**
**రూ లక్ష విలువైన కలప స్వాధీనం, ఐదు కేసులు నమోదు**
**అసాంఘిక కార్యకలాపాలు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవు**
**వాహనదారులు హెల్మెట్ ధరించాలి**
**ప్రజల సంరక్షణ, భద్రత కైక మ్యూనిటీ కాంటాక్ట్ ల నిర్వాహణ**
**70 మంది సిబ్బందితో ఉద యం 5 గంటల నుండి తనిఖీలు**
**స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్**



**ఇచ్చోడ, ఏప్రిల్ 18, (ప్రజా జ్యోతి)** ప్రజల రక్షణ, సంరక్షణ సక్ర మంగా నిర్వహించడానికి క మ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సెర్చ్) లను నిర్వహించడం జరుగుతుందని స్పెషల్ బ్రాంచ్ డి ఎస్పి పోతారం శ్రీని వాస్ తెలిపారు. ఇచ్చోడ మం డలంలోని జోగిపేట గ్రామంలో ఉదయం ఐదు గంటల నుండి 70 మంది సిబ్బందితో కమ్యూ నిటీ కాంటాక్ట్ ను నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో 38 ద్వి చక్ర వాహనాలు తనిఖీ చేయ గా,సరైన ధ్రువపత్రాలు లేనటు వంటి 10 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. దీర్ఘకాలి కంగా పెండింగ్ లో ఉన్నటు వంటి 15వేల రూపాయల చలాన్లను ప్రజలు చెల్లించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రజల తో మాట్లాడుతూ రాష్ట్రవ్యా ప్తంగా రోడ్డు భద్రత వారోత్స వాల సందర్భంగా "అరైవ్ అలై వ్" లో భాగంగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రాణన ష్టాన్ని తగ్గించాలని సూచించారు. ప్రజలు యువత వాహనాలలో ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. అదేవిధంగా గం జాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలిపారు. అక్రమంగా కలప నిలువ ఉంచిన ఐదుగురిపై కేసు నమోదు చేయడం జరిగిందని, దాదాపు లక్ష రూపాయల విలువైన కల ప స్వాధీనం చేసుకోవడం జరి గిందని తెలిపారు. ఎలాంటి అ సాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా ఉండాలని సూచించారు. ముఖ్యంగా సీ సీటీవీ కెమెరాల ప్రాధాన్యత ను తెలియ జేస్తూ వాటి ఏ ర్పాటుకు కృషి చేయాలని తెలిపారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించి సోషల్ మీడియా పట్ల అప్రమత్తతతో వ్య వహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ ఎస్ హెచ్ ఓ బండారి రాజు, ఇచ్చో డ రూరల్ సీఐ సిహెచ్ రమేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఎన్ చంద్ర శే ఖర్, ఎస్సైలు ఇమ్రాన్, శ్రీకాం త్, పూజ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 20 నుంచి సంక్షేమ వారోత్సవాలు



**విజయ వంతం చేయండి**
**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి రామకృష్ణారావు**

**ఆదిలాబాద్ బ్యూరో,ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఏప్రిల్ 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు సంక్షేమ వారోత్సవాలు నిర్వహించనున్న ట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. ఈ సంక్షేమ వారోత్సవాలను ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాల నిర్వాహణపై హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లతో సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రో జుల కార్యచరణలో భాగంగా ఏప్రిల్ 20వ తేదీ నుంచి 26వ తేదీవరకు నిర్వహించనున్న సంక్షేమ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. వారం రోజుల పాటు ప్రతిరోజు సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా నిర్దేశించిన కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. అ దేవిధంగా అన్ని జిల్లాల్లో వ్యవసాయ శాఖ పరిధిలో కొనసాగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేసి వీలై నంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వీసీ అనంతరం జిల్లా అధికారులతో ఇంచార్జ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఏ ప్రిల్ 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు నిర్వహించనున్న సంక్షేమ వారోత్సవాలను పక్కాగా నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజైన ఏప్రిల్ 20వ తేదీన జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్లు, విద్యాసంస్థల్లో శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలని సూచించారు. రెండో రోజు విద్యార్థులకు టాలెంట్ ఫెస్టివల్ పేరుతో క్విజ్, డిబేట్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మూడో రోజున అన్ని సంక్షేమ వసతి గృహాలు, విద్యాసంస్థల్లో ఏమైనా నామరమ్మతులు చేయాల్సి ఉంటే వాటిని పూర్తిచేయాలని ఆదేశించారు. నాలుగో రోజున విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు ఆహ్వానించి ప్రభుత్వం విద్యార్థుల కోసం అమలు చేస్తున్న సౌకర్యాలపై వివరించాలని తెలిపారు. తదుపరి రోజుల్లో విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, సమ్మర్ క్యాంప్స్, బడిబాట కార్య క్రమాలను చేపట్టాలని సూ చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఆర్ఎస్ చిత్రు (రెవెన్యూ) జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మోడర్న్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ను విద్యార్థులు,యు వత సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**




**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 18, (ప్రజా జ్యోతి)** మోడర్న్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ను విద్యార్థులు, యు వత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజ ర్షిషా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిపాలన, ఆదిలాబాద్ కళాఅకాడమీ సహకారంతో ఆధ్వర్యంలో స్థానిక రిమ్స్ ఆడిటోరియంలో ఈ నెల 25న ఉదయం 9 గంటల నుండి సా యంత్రం 4 గంటల వరకు ని ర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, యువత భవిష్యత్తు ఉపాధి అవకాశాలను అర్థం చేసుకొని, ఆధునిక ప్రపంచానికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి సహాయపడుతుంద నితెలిపారు. అదేవి ధంగా కెరీర్ అవగాహన, నైపుణ్య మార్గదర్శనం, ఆత్మవిశ్వాస పెంపు, ఉద్యోగ సిద్ధత పై పట్టు సాధం చే అవకాశం ఉందని అభిప్రా యపడ్డారు. ముఖ్యంగా ఇంట ర్మీడియట్ విద్యార్థులు, యువత, తప్పనిసరిగా హాజరవ్వాలని, హాజరయ్యే వారు తమతో నోట్బుక్, పెన్ తీసుకు రావాలని సూచించారు. అర్హ త కలిగిన విద్యార్థులు, యువత ఈ అవకాశాన్ని వినియో గించుకోవాలని ఈ సందర్భంగా ప్రకటనలో కలెక్టర్ కోరారు.

## దశాబ్దాల నాటి పాత బావి కూలిపోవడంతో గ్రామస్తుల ఆందోళన

**త్వరలోనే మరమ్మ తులు చేయిస్తానన్న సర్పంచ్ రుక్మ బాయి**



**ఏప్రిల్ 18: సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి::** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియో జకవర్గం పెంచికల్పేట్ కొండపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని జై హింద్ పూర్ గ్రామంలో దశాబ్దాల క్రితం నాటి పురాతన బావి కూలి పోవడంతో, కోయవాడ వాసులు తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై స్పందించిన స్థానిక సర్పంచ్ రుక్మాబాయి గణపతి, వెంటనే క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీ లించి ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు శనివారం రోజున గ్రామ నాయకులు గణపతి, పురుషోత్తం, చంద్రు, సంజీవ్, సత్తయ్య వార్డు సభ్యులు లాస్మయ్య ఘటనా స్థలానికి చేరుకుని బావిని క్షుణ్ణంగా పరిశీలించారు. బావి కూలిపోయి ప్రమాద కరంగా మారడాన్ని గుర్తించిన నాయకులు,ఇది ప్రజలకు, ము ఖ్యంగా పిల్లలకు ప్రమాదకరమని గ్రహించారు.? ఈ సందర్భం గా వార్డు ప్రజలు మాట్లాడుతూ..బావి కూలిపోవడంతో నీటి అవసరాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా మని నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సర్పంచ్ ప్రతినిధులు, ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు.అతి త్వరలోనే బావికి అవసరమైన మరమ్మతులు చేపట్టి, పునరుద్ధరిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు అన్నం గణపతి

# అభివృద్ధికి పాటుపడుతూ మరిన్ని అవార్డులు అందుకోవాలి

## సోనేరావ్‌ను అభినందించిన ఎస్సీ,ఎస్టీ రాష్ట్ర మంత్రి అడ్లూరి





**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 18, (ప్రజా జ్యోతి)** అటవీ ఉత్పత్తులపై ఆధారప డి, పోడు వ్యవసాయం చేసు కుంటూ జీవనం కొనసాగిస్తున్న కొలాం కులస్తుల అభివృద్ధి కి, వారిని చైతన్యవంతులుగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న ఆదిమ గిరిజన కొలాం సేవా సంఘం రాష్ట్ర అ ధ్యక్షుడు కొడప సోనేరావ్ భవి ష్యత్తులో రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో మరిన్ని ఉన్నతమైన అవార్డు లను అందుకోవాలని ఎస్సీ, ఎస్టీ శాఖల రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అభిప్రాయ ప డ్డారు. రాజ్యాంగ నిర్మాత డా క్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ నెల 14న హైదరాబాద్ నగరంలోని రవీంద్ర భారతిలో నిర్వహించిన జయంతి వేడుకల సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పలువురు దళిత రత్న అవార్డుకు ఎం పికయ్యారు. అందులో భాగం గానే గిరిజన తెగలలో ఆర్థికంగా, రాజకీయంగా, విద్య, ఉపాధి, తదితర రంగాల్లో అ త్యంత వెనుకబడి ఉన్న ఆదిలాబాద్ జిల్లా పీవీటీజీ తెగకు చెందిన ఆదిమ గిరిజన కొలాం సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈ అవార్డుకు ఎంపిక య్యారు. దీంతో ఎస్సీ, ఎస్టీ శాఖ మంత్రి క్యాంపు కార్యాల యం నుంచి ఆహ్వానం అందడంతో శనివారం ఆయన జగి త్యాల్ జిల్లాలోని ధర్మపురిలో గల మంత్రి క్యాంపు కార్యాల యానికి వెళ్లారు. దీంతో కొడప సోనేరావ్‌ను మంత్రి శాలువతో సత్కరించి దళిత రత్న అవార్డు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సోనేరావ్ మాట్లాడుతూ పీఎం జన్మాన్ పథకం కింద ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పలువురు కొలాం తెగకు చెందిన లబ్ధిదా రులకు ఇండ్లు మంజూరయ్యాయన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల ఆదేశాల మేరకు వారికి ఉన్న గుడిసేలను సైతం తొలగించడం జరిగింద న్నారు. వాటి నిర్మాణాలకు అధికారులు, ప్రజా ప్రతినిధులు భూమి పూజ సైతం చేశారన్నారు. ప్రస్తుతం వాటి నిర్మా ణాలను చేయించకుండా కోర్ ఏరియా పేరుతో అటవీ శాఖ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ విషయంలో పలు ఉద్యమాలు చేయడంతో పాటు రాష్ట్ర, కేంద్ర మంత్రులకు కలవడంతో పాటు రాష్ట్ర, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ల దృష్టికి సైతం తీసుకెళ్లాడం జరిగిందన్నారు. అయిన్నప్పటికీ సమస్యకు పరిష్కారం లభించకపోవడంతో ప్రస్తుతం నివాసం ఉండేందు కు ఇండ్లు లేక కొలాం తెగకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీ సుకెళ్లడంతో పాటు కేంద్ర ప్ర భుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరం అయ్యేలా చొరవ తీసుకోవాలని మంత్రిని కోరడం జరిగిందని సోనేరావ్ తె లిపారు. సానుకూలంగా స్పం దించిన మంత్రి సీఎం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కరం కోసం కృషి చేస్తానని హామీ ఇ చ్చారన్నారు. అలాగే త్వరలో ఉట్నూర్‌లో భారీ బహిరంగా సభ ఏర్పాటు చేయాలని, ఆసభకు తానే స్వయంగా హాజ రవుతనని తెలిపిన్నట్లు పేర్కొన్నారు. ఈయన వెంట మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నక్క రాందాస్, కొలాం సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు టేకం లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

# సిర్పూర్(టి) హెచ్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్. ఖుర్ ర్షీద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించిన ఎస్సై సాగర్



**ఏప్రిల్ 18, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) హెచ్.పీ గ్యాస్ డీలర్ మొహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్ర కేంద్రాన్ని ఎస్.ఐ, సాగర్ ప్రారంభించారు. సోషల్ వర్కర్ ఇఫ్ఫాత్ హుస్సేన్, మహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్ లతో కలిసి మంచి నీళ్లను పంపిణీ చేశారు. ఎస్సై డి సాగర్ మాట్లాడుతూ...ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచు కొని ఖుర్ షీద్ హుస్సేన్ చలివేంద్రాన్ని ప్రారంభించారని అన్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉండడంతోదాని ఉపశమనం కోసం మంచి నీళ్లు తాగించాలని సదుద్దేశంతో పుణ్యకార్యం చేయాలని బాట సారులకు, ప్రయాణికులకు, చల్లని నీరు అందించడం ద్వారా వడదెబ్బ బారిన పడకుండా రక్షించవచ్చునని, చలి వేంద్రం ఏర్పాటు చేయడం వల్ల ప్రజల దాహార్తిని తీరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ బృందం, స్థానిక గ్రామ వాసులు పాల్గొన్నారు.

# సిబ్బంది విధులలో అంకితా భావంతో పనిచేయాలి

- జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీసు సిబ్బందికి సెట్ కాన్ఫరెన్స్ ఏర్పాటు
- ప్రతి ఒక్క పోలీసు విధులలో యూనిఫామ్ ధరించాలని, ని జాయితీతో పని చేయాలని సూచన
- ఎండాకాలం దృష్ట్యా సిబ్బంది అందరూ సరైన జాగ్రత్తలు పాటించాలి
- ఇప్పటివరకు జరిగిన బందో బస్తులు సక్రమంగా జరిగినందుకు గాను సిబ్బందికి అభి నందనలు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 18, (ప్రజా జ్యోతి)**జిల్లా పోలీసు సిబ్బందితో నేరుగా మాట్లాడేందుకు జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ ఉదయం 10:30 గంటలకు సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. సుమారు 30 నిమిషాల పాటు కొనసాగిన ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని స్థాయి పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీసు సిబ్బంది తమ విధుల పట్ల అంకితభావం ప్రదర్శిస్తూ, నీతి–నిజాయితీలతో పనిచేయాలని సూచించారు. ఇటీ వల జిల్లాలో నిర్వహించిన ముఖ్యమైన బందోబస్తులను విజయవంతంగా పూర్తిచేసి నందుకు సిబ్బందిని అభినం దించారు. ఎండాకాలం దృష్ట్యా సిబ్బంది ఆరోగ్యాన్ని కా పాడుకునేందుకు తగిన జాగ్ర త్తలు తీసుకోవాలని, తగినంత నీరు తాగడం, ఎండలో బ యటకు వెళ్లే సందర్భంలో రక్షణ చర్యలు పాటించాలని సూచించారు. “అరైవ్ అలైవ్” కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసినందుకు సి బ్బందిని ప్రశంసిస్తూ, రోడ్డు ప్రమాదాల నివారణలో పోలీ సుల పాత్రను కొనియాడారు. ప్రజల ప్రాణ నష్టాన్ని తగ్గించ డమే ప్రధాన లక్ష్యమని తెలి పారు. పోలీస్ స్టేషన్లలో రికా ర్డులను ఎప్పటికప్పుడు నవీ కరించి పెండింగ్ లేకుండాని ర్వహించాలని, బాధితులతో గౌరవంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి రవాణా, రాయితీ బియ్యం అక్రమ రవాణా వం టి అంశాలపై సమాచారం అం దించిన సిబ్బందిని ప్రోత్సహి స్తూ నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు. జి ల్లాలో ఓపెన్ డ్రింకింగ్‌ను అరికట్టేందుకు కఠిన చర్యలు తీ సుకోవాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారుల పనితీరును ప్రతి వారం పర్యవేక్షించి, నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విధుల్లో ఉన్న ప్రతిసారి యూనిఫామ్ ధరించాలని, యూనిఫామ్‌లో ఉన్నప్పుడు మర్యాదపూర్వక ప్రవర్తన పాటించాలని స్పష్టం చేశారు. సిబ్బందికి వారాంతపు సెలవులు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, త్వరలోనే సిబ్బందికి ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలి పారు. సమాజ భద్రత, శ్రేయ స్సు కోసం పోలీసు వ్యవస్థ కట్టుదిట్టంగా పనిచేయాల్సిన అవసరం ఉందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పో లీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కేరమేరిలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

**హెల్మెట్ ధరించిన వాహనదారులకు పువ్వులతో అభినందన**



**కేరమేరి 18 ఏప్రిల్ ప్రజా జ్యోతి** రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కేరమేరి మండల కేంద్రంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఎస్ఐ మధుకర్, పాఠశాల విద్యార్థులు కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్ ధరించి వాహనాలు నడుపుతున్న ప్రయాణికులకు ఎమ్మెల్యే, విద్యార్థులు స్వయంగా పువ్వులు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ.. హెల్మెట్ ధరించడం కేవలం చట్టం కోసం కాదని, ప్రతి ఒక్కరి ప్రాణాల రక్షణకు ఎంతో కీలకమని పేర్కొన్నారు. అందరూ బాధ్యతగా వ్యవహరించి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పిలుపునిచ్చారు.

# పోషన్ పక్వాడ ప్రోగ్రాం లో భాగంగా చిన్నారు లకు అన్న ప్రసన్నం

**గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు,కిషోర్ బాలికలకు పౌష్టికా. ఆహారం పై సూచన**

**5 సంవత్సరాల పిల్లలకు వచ్చే వ్యాధులు,మేధో వికాసం,వికాలంగత పై అవగాహన:**

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న సర్పంచ్ రాజక్క ఉప సర్పంచ్ శారద:**

**లోన్వెల్లి సెక్టార్ అంగన్ వాడి సూపర్వైజర్ షేక్ హసీనా,పద్మ:బి**



**ఏప్రిల్ 18, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ పరిధిలోని లోన్వెల్లి సెక్టార్ పారిగాం గ్రామం లో ఉన్న అంగన్వాడి సెంటర్ 1మరియు 2లో లోన్వెల్లి సెక్టార్ సూపర్వైజర్ లు షేక్ హసీనా,ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషన్ పక్వాడ కార్యక్రమానికి సర్పంచ్ రాజక్క,ఉప సర్పంచ్ శారద ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అట్టి సందర్భంలో గ్రామస్తు లు,గర్భిణీ స్త్రీలు, కిశోర బాలికలు,బాలింతలు, చిన్నారులతో కలిసి 6 సంవత్సరాల చిన్న పిల్లలకు అన్న ప్రసన్నం నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు కిశోర బాలికలు చిన్నారులు బలంగా దృఢంగా ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకునే ఆహార జాగ్రత్తల పై సూచించారు. పిల్లల మేదో వికాసం వచ్చే వ్యాధులు,వికాలంగత గురించి విశ్లేషించి,కులుప్త కరించి, వివరించారు. ఇలాంటి వ్యాధులు ప్రబల కుండా నివారించడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అభివర్ణించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశ వర్కర్, అన్వాడి టీచర్లు,గ్రామ పెద్దలు, బాలింతలు గర్భిణీ స్త్రీలు కిశోర్ బాలికలు చిన్నారులు పాల్గొన్నారు

# రజక సంఘం ఆధ్వర్యంలో కౌన్సిలర్లకు సన్మానం




**రామకృష్ణాపూర్,ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):** క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కౌన్సిలర్లకు స్థానిక రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వీరనారి, సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహానికి మున్సిపల్ చైర్పర్సన్ గొడిశెల సంధ్యారాణి, వైస్ చైర్పర్సన్ మిట్టపల్లి సరిత పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె త్యాగాలను స్మరించుకుంటూ నాయకులు ఆమె సేవలను కొనియాడారు. అనంతరం రజక సంఘం సభ్యులు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుని సేవలందించాలని సూచించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ గొడిశెల సంధ్యారాణి మాట్లాడుతూ, మున్సిపాలిటీలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్ల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే పట్టణం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. వైస్ చైర్పర్సన్ మిట్టపల్లి సరిత మాట్లాడుతూ, ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని పరిష్కరించేందుకు కట్టుబడి ఉంటామని, ప్రతి వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొని నూతన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గాండ్ల సమ్మన్న, రజక సంఘం అధ్యక్షులు నడిగోట తిరుపతి, శంకర్,పున్నం,సమ్మయ్య,శ్రీనివాస్,మహిళా అధ్యక్షురాలు జాలిగాపు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్అలైవ్ కార్య క్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థుల ద్వారా

**రోడ్డు భద్రతపై అవగాహన నిర్వహించిన**

**పెంచికల్పేట్ ఎస్సై అనిల్ కుమార్**



**ఏప్రిల్ 18, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని పెంచికల్పేట్ మండల కేంద్రంలో ఎస్ఐ అనిల్ కుమార్ ఆధ్వర్యం లో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థుల ద్వారా రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు హెల్మెట్ ధరించాలని ప్లకార్డులు పట్టుకుని వాహనదారు లకు అవగాహన కల్పించారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షిత ప్రయాణాలు కొనసాగించా లని అన్నారు. అలాగే హెల్మెట్ ధరించిన వాహనాదారులను ప్రోత్సహిస్తూ అభినందించారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ మరియు కానిస్టేబుల్ వెంకటేష్ పాల్గొన్నారు.

# భూ మోసంను ఛేదించిన మా వాల పోలీస్

**నలుగురు అరెస్ట్**

**నకిలీ పత్రాలతో ప్లాట్ విక్రయం**

**ప్రజలను మోసం చేసిన గ్యాంగ్ పై కేసు నమోదు**

**మావల ఇన్స్పెక్టర్ కర్ర స్వామి**



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 18, (ప్రజా జ్యోతి)** మావాల పోలీస్ స్టేషన్ పరిధిలో భూ మోసం, నకిలీ పత్రాల తయారీకి పాల్పడుతున్న గ్యాంగ్ పాల్పడుతున్న మో సాలను పోలీసులు ఛేదించి నలుగురిని అరెస్ట్ చేసినట్లు మావాల ఇన్స్పెక్టర్ కర్ర స్వామి తెలిపారు. బోథ్ జామా మ సీదు ఇమామ్ జంషేడ్,ఎం.డి. తాఖియుద్దీన్ ఫిర్యాదు మేర కు ఈ కేసు వెలుగులోకి వ చ్చింది. బాధితులు జూలై 2024లో ఆదిలాబాద్ లోని కేఆర్కే కాలనీ (డోర్ నెం. 17- 261)లో ఒక ప్లాట్‌ను రూ. 4,95,000/-కు కొనుగోలు చేశారు. నిందితులు నకిలీ పత్రా లను చూపించి బాధితుల ను నమ్మించారు. తహసీల్దార్ కా ర్యాలయం నుండి జారీ చేసినట్లుగా చూపిన పట్టా పత్రం, మావాల గ్రామపంచాయతీకి సంబంధించిన నకిలీ పన్ను రసీదులు, ఆదిలాబాద్ ము న్సిపాలిటీకి చెందిన అంచనా రికార్డులను సృష్టించి మోసా నికి పాల్పడ్డారు. బాధితులు ఆ ప్లాట్‌ను తిరిగి విక్రయించే ప్రయత్నంలో అసలు యజ మాని అభ్యంతరం వ్యక్తం చేయడంతో మోసం బయట పడింది. మావాల తహసీల్దార్ అందించిన విచారణలో పత్రాలు పూర్తిగా నకిలీవని నిర్ధారించారు. ఈ ఘటనపై మావల పోలీస్ స్టేషన్ లో క్రైం నెం. 257/2026 కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి 17- 04- 2026న నలుగురిని అరెస్ట్ చేశారు.

**అరెస్ట్ అయిన నిందితుల వివరాలు**

షేక్ ముష్కానా (ఎ1) -- ప్లాట్ యజమానిగా నటించింది షేక్ ముజాహిద్ (ఎ2) -- హోం గార్డ్. షేక్ అతీక్ ఏ అత్తు (ఎ 4) -- బాధితులను గుర్తించి విక్రయాన్ని సమన్వయం చే శాడు. ఎస్కే ఫిరోజ్ (ఎ5) నకి లీ పన్ను రసీదులు తయారు చేశాడు. ఇంకా ఇద్దరు నిందితు లు వసీం అహ్మద్ (ఎ3), షేక్ ముజమ్మిల్ (ఎ6) పరారీలో ఉండగా, వారిని పట్టుకు నేం దుకు చర్యలు కొనసాగుతు న్నాయని తెలిపారు. నింది తులపై భారతీయ న్యాయ సంహిత (బిఎన్ ఎస్) సెక్షన్లు 318(4), 336(3), 338, 340(2) =/ష 3(5) కింద కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మావాల ఇన్స్పెక్టర్ కర్ర స్వామి ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. “భూమి కొనుగోలు చేసే ముందు తప్పనిసరిగా తహసీల్దార్ లేదా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో పత్రాలను ధృవీకరించుకోవాలి. మధ్యవ ర్తులు ఇచ్చే పత్రాలపై మాత్ర మే ఆధారపడకండి” అని తె లిపారు.

## కొమురం భీం జిల్లాలో ఎస్టీ రిజర్వేషన్ నియోజకవర్గం ఏర్పాటు చేయాలి

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లను డిమాండ్ చేసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చంద్రగిరి సుదర్శన్ మాదిగ**



**ఏప్రిల్ 18, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్లో ఎమ్మార్పీఎస్ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్య దర్శి చంద్రగిరి సుదర్శన్ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా నాయకుల తో కలిసి మాట్లాడుతూ. రాష్ట్రంలో నియోజక వర్గాల పునర్విభజన జరిగితే కొమురం భీం, ఆసిఫాబాద్ జిల్లాలో ఎస్సీ నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత 119 నియోజక వర్గాలు ఉన్నాయని అన్నారు. అందులో కొమురం భీం జిల్లాలో ఆసిఫాబాద్, సిర్పూర్ (టి) రెండు సిర్పూర్(టి) జనరల్, ఆసిఫాబాద్ ఎస్టి జనరల్ కొనసాగుతున్న తరుణంలో కొత్త నియోజకవర్గాల పునర్విభజన లో 119 కి బదులు, 179 నియోజకవర్గాలు కానున్న నేపథ్యంలో కొమురం భీం జిల్లాలో అదనంగా మూడు నియోజకవర్గాలు పెంచుతున్నట్లు ప్రకటన ద్వారా అన్నారు. ఇదే కనుక నిజమైతే అదనంగా మూడు శాసన నియోజక వర్గాలు ఏర్పాటయితే అందులో (1) కాన్స్టెన్సీని మహిళలకు రిజర్వేషన్ చేయడం అభినందనీయ మని అన్నారు. అదే విధంగా అందులో ఇంకో నియోజకవర్గాన్ని ఎస్సీ రిజర్వేషన్ గా ప్రకటించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.జిల్లాలో దాదాపు లక్షకు పైన దళిత ఓటర్ లు ఉన్నారని అన్నారు. సిర్పూర్(టి) నియోజక. వర్గంలో 1,80,000 ఓట్లు ఉంటే అందులో 50వేల ఓటర్లు దళితులేనని అన్నారు. సిర్పూర్(టి) నియోజకవర్గంలో దళితుల ఓట్లతోనే ఎమ్మెల్యేగా గెలుస్తున్న విషయం స్పష్టంగా అర్థమవుతుంది, కనుక సిర్పూర్ (టి) నియోజక వర్గంలోని కొన్ని మండలా లను ప్రతిపాదికంగా తీసు. కొని ఎస్సీ నియోజక వర్గం గా రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వాలు ఉత్తర్వులు జారీ చేయాలని దళితుల పక్షాన ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేశారు. నూతనంగా ఏర్పాటు కానున్న మూడు నియో జకవర్గాలతో మొత్తం జిల్లాలో 5 నియోజక వర్గాలు కానున్నందున, జనరల్ సీట్లలో రాజకీయ పార్టీలు బీసీలకు టికెట్లు ఇస్తే బీసీలు ఇద్దరు ఎమ్మెల్యేలు కావడానికి అవకాశం ఉంది, జనరల్ లో ఓసి లు ఎమ్మెల్యే రావడానికి అవకాశం ఉంది ఎస్టీలో ఎస్టీ అభ్యర్థులు ఎమ్మెల్యే కావడానికి అవకాశం ఉందని,మహిళా రిజర్వేషన్లు లో మహిళలు ఎమ్మెల్యే, దళితులు ఎమ్మెల్యేలు కావడానికి అవకాశం ఉందని,జిల్లాలో అన్ని కులాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు చంద్రగిరి రవీందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంజన్న మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు, నక్కసయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి గద్దల ప్రవీణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ కో ఇన్చార్జి బిహెచ్పిఎస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతినగర్ లో రాత్రి వేళ లో విద్యుత్ అంతరాయం

**అదిలాబాద్ టౌన్ ఏప్రిల్ 18 ( ప్రజా జ్యోతి )** అదిలాబాద్ పట్టణం వార్డ్ నెంబర్ 34 శాంతినగర్ గంధేవార్ తోటలో గత వారం రోజుల నుండి రోజు రాత్రి వేళ సుమారు 10నుంచి 12 మధ్య కరెంటు పోతుంది. కరెంట్ రావడానికి 2 గంటల సమయం పడుతుంది.దీంతో తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. చిన్నపిల్లలు పడుకోవడానికి చాలాకష్టంగా ఉందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా జ్యోతి ఏఈ కిరణ్ తో చరవాణిలో మాట్లాడగా మీ గంధేవార్ తోటలో ఒకే ట్రాన్స్ఫర్ ఉండడం వల్ల వేసవిదృష్ట ఏసీలు నడవడం వల్ల ఎక్కువ గా విద్యుత్ వినియోగించడం వల్ల ట్రాన్స్ఫార్మర్ ఎక్కువ పడి ఫీజులు జంప్ అవుతున్నాయని కరెంట్ పోతుందని అన్నారు. ఇంకో ట్రాన్స్ఫర్ వేస్తే కానీ ఈ సమస్య తీరని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇంకొక కొత్త ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యను తీర్చాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## పార్లమెంటు ఉభయసభల నిరవధిక వాయిదా

పార్లమెంటు ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. శనివారం ఉదయం 11 గంటలకు లోక్సభ ప్రారంభంకాగానే సభ్యులు జాతీయ గేయాన్ని ఆలపించారు. అనంతరం ఎటువంటి ఇతర చర్చలు, బిల్లుల ప్రక్రియలు లేకుండానే సభను స్పీకర్ ఓం బిర్లా నిరవధిక వాయిదా వేశారు. సభ ప్రారంభం కాగానే బడ్జెట్ సమావేశాలకు సంబంధించిన ముగింపు వ్యాఖ్యలను స్పీకర్ చదివారు. సభ వాయిదా పడే సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ తదితరులు సభలో ఉన్నారు. జనవరి 28న ప్రారంభమైన పార్లమెంటు బడ్జెట్ సెషన్ ముగిసిన సందర్భంగా స్పీకర్ ఓం బిర్లాను గౌరవపూర్వకంగా కలిసిన వారిలో ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అమిత్షా, కిరణ్ రిజిజు, కాంగ్రెస్ ఎంపీలు కుమారి సెల్జా, కేసీ వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

**రాజ్యసభ సైతం**

ఇక శనివారం ఉదయం రాజ్యసభ ప్రారంభమైన కొద్దిసేపటికే ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ సభను నిరవధికంగా వాయిదా వేశారు. బడ్జెట్ సమావేశాలు, ప్రత్యేక సమావేశాలు ముగియడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈసారి పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో రాజ్యసభ సుమారు 157 గంటల 40 నిమిషాల పాటు పనిచేసిందని, 109.87 శాతం ఉత్పాదకతను సాధించిందని ఛైర్మన్ వెల్లడించారు. బడ్జెట్ సెషన్లో 117 ప్రశ్నలు, 446 జీరో అవర్ అభ్యర్థనలు, 207 స్పెషల్ మెన్షన్లకు అవకాశాన్ని ఇచ్చామన్నారు. ప్రస్తుతం రాజ్యసభలో 245 మంది సభ్యులు ఉన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై నాలుగు రోజుల చర్చలో 79 మంది ఎంపీలు, బడ్జెట్పై నాలుగు రోజుల చర్చలో 97 మంది ఎంపీలు పాల్గొన్నారని రాజ్యసభ ఛైర్మన్ తెలిపారు. ఈ సెషన్లోనే ఏప్రిల్ 17న రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్గా హరివంశ్ నారాయణ్ సింగ్ వరుసగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. రాజ్యసభ చరిత్రలో ఒక నామినేటెడ్ సభ్యుడు ఈ పదవిని చేపట్టడం ఇదే తొలిసారి.

**వీగిపోయిన రాజ్యాంగ సవరణ బిల్లు**

మొత్తం మీద మూడు రోజుల పాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు జరిగాయి. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు గురువారం రోజు లోక్సభలో వీగిపోయింది. మూడింట రెండు వంతుల మెజారిటీ లేకపోవడంతో బిల్లు ఆమోదానికి నోచుకోలేదు. రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంతో దానికి అనుబంధంగా ఉన్న యూటీ చట్ట సవరణ సహా డీలిమిటేషన్ బిల్లులను కేంద్రం వెనక్కి తీసుకుంది. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ప్రైవేటు మెంబర్ బిల్లును డీఎంకే ఎంపీ పీ విల్సన్ శనివారం రాజ్యసభలో ప్రవేశపెట్టారు.

## కేరమేరిలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**బ్యాట్ పట్టి పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే**

**క్రీడలు శారీరక, మానసిక దృఢత్వానికి దోహదం**



**కేరమేరి ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి** శ్రీ పెందోర్ శ్యాంరావు పటేల్ స్మారకార్థం సేవా సమితి ఆధ్వర్యంలో కేరమేరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ను శుక్రవారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై లాంఛ నంగా ప్రారంభించారు. క్రీడాకారులతో పరిచయం చేసుకున్న అనంతరం బ్యాట్ పట్టి బంతిని ఆడి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు ఇలాంటి టోర్నమెంట్లు దోహదపడతాయని తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తి చాటాలని సూచించారు.కార్యక్రమంలో కేరమేరి మండల ప్రజాప్రతినిధులు, సేవా సమితి నిర్వాహకులు, స్థానిక నాయకులు, క్రీడాభిమానులు, పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

## పనిలోనే ప్రాణం కోల్పోయిన టెక్నీషియన్



**జైపూర్ ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి** సీసీటీవీ ఇన్స్టాలేషన్ పనిలో ఉన్న యువకుడు స్టాండ్పై నుంచి కిందపడిపోవడంతో ప్రాణాలు కోల్పోయిన ఘటన జైపూర్ మండలంలో చోటుచేసుకుంది. మంచిర్యాల తిలక్నగర్కు చెందిన తోగిటి శివ (29) సీసీటీవీ రిపేర్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.కేజీబీవీ హాస్టల్లో సీసీ కెమెరాల ఏర్పాటు పనులకు కాంట్రాక్ట్ రావడంతో కాంట్రాక్టర్ ఆర్. రమేష్ శివతో పాటు మరొకరిని పనికి పంపించాడు.శుక్రవారం సాయంత్రం సుమారు 6.15 గంటల సమయంలో స్టాండ్పై నిలబడి పని చేస్తుండగా శివ అకస్మాత్తుగా కిందపడిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. సహచరులు వెంటనే 108 అంబులెన్స్లో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు,.తగిన భద్రతా చర్యలు తీసుకోకుండా పనులు చేయించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని మృతుడి అన్న విజయ్ ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు స్థానిక ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.